క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సాధువెల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. కూలీల వివరాలు, హాజరు పట్టికను పరిశీలించారు. తీసుకున్న కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలని కూలీలకు సూచించారు. ప్రతిఒక్కరికి పనిదినాలను కల్పించాలన్నారు. కూలీల సంఖ్య పెంచాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో లైట్ మోటార్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జూపల్లి శ్రీశైలం, అధ్యక్షుడిగా అవుశెట్టి నర్సింహ, ఉపాధ్యక్షుడిగా పెద్దగోని రమేష్, ప్రధాన కార్యదర్శిగా వర్కాల రాము, సహాయ కార్యదర్శిగా అంతటి నరేష్, కోశాధికారిగా వెంకటేశం, సభ్యులుగా నాతి శ్రీశైలం, యా దయ్య, పరమేష్, లింగస్వామి, లింగస్వామి, చంద్రయ్య ఎన్నికయ్యారు.

బాధ్యతల స్వీకరణ

ఆత్మకూరు(ఎం): మండల పంచాయతీ రాజ్ విభాగం ఏఈగా సునీత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సైట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారిగా ఎస్. శిల్ప బాధ్యతలు స్వీకరించారు.

గ్రామీణ వైద్యులను గుర్తించాలి

తుర్కపల్లి: గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న లక్ష్మాపూర్‌లో ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 50 సంవత్సరాలు నిండిన గ్రామీణ వైద్యులకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో దుగ్యాల రవికుమార్, బాలయ్య, సంతోష్, లక్ష్మణ్, నరేం, షరీఫ్, మహేశ్, దుర్గయ్య, రాజ్‌కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

ఆత్మకూరు(ఎం): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. గడువు ముగిసిన ఎరువులను దుకాణంలో పెట్టొదని సూచించారు. అనంతరం ఏపీజీవీ బ్యాంక్‌లో రూ.2వేల నోట్ల మార్పిడి రద్దీని ఆయన పరిశీలించారు.

దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి : దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై దిలీప్‌కుమార్ అన్నారు. మండలంలోని తాజ్‌పూర్, బీఎస్ తిమ్మాపురం, వడపర్తి, జమ్మాపురం, ముస్త్యాలపల్లి గ్రామాల్లో మంగళవారం ఆధ్వర్యంలో దొంగతనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు(ఎం): బోర్‌వెల్ పథకం కోసం ఎస్సీ కమ్యూనిటీకి చెందిన రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఎంపీడీఓ బండారు యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 31లోపు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

భారత రాజ్యాంగ గ్రంథాన్ని అందజేయాలి

చౌటుప్పల్ : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని హైవేపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, నరేందర్, గాలయ్య, సంజీవ్, స్వామి, నరేష్, నరేందర్, సన్ని, శివ, నరేష్ పాల్గొన్నారు.

కబీర్ మృతి తీరని లోటు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ కబీర్ మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం కబీర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, నాయకులు మహ్మద్ మజహర్, ఎజాజ్, పవన్, అవైజ్ తదితరులు ఉన్నారు.

ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌పై ఎస్ఓటీ పోలీసుల దాడి

ఆలేరురూరల్ : కల్తీ ఐస్ క్రీమ్‌లు, సామగ్రిని ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని చింతలబస్తీలో ఐస్ క్రీముల వ్యాపారం చేస్తున్న ఎండీ చాంద్ మియా యూనిట్‌పై మంగళవారం ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఐస్‌క్రీములను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. మ్యాంగో, ఐస్ క్రీమ్ కవర్స్ 700, స్ట్రాబెర్రి ఐస్ క్రీమ్ కవర్స్7000, , బ్రాండ్ మ్యాంగో ఫ్లేవర్ లిక్విడ్ బాటిల్స్4, పీకాక్ బ్రాండ్, ఆరెంజ్ ఫ్లేవర్ లిక్విడ్, బాటిళ్లు రెండు, కుల్ఫీ స్టిక్ 100, మ్యాంగో సాంచస్12, యూనికార్న్ కార్న్‌ఫ్లేవర్ 12 కిలోలు, కుల్ఫీ కవర్లు 15,00, షుగర 50కిలోలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మున్సిపాలిటీల్లో 'ట్రిపుల్ ఆర్'

- వచ్చే నెల 5 వరకు కొనసాగనున్న మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్ కార్యక్రమం
- భువనగిరి మున్సిపాలిటీలో 20 కేంద్రాల ఏర్పాటు
- పాత సామగ్రిని సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది


అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

భువనగిరిటౌన్ : పట్టణాల్లో స్వచ్ఛత కోసం కేంద్ర ప్రభుత్వం 'మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. మున్సిపాలిటీల పరిధిలోని ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు, రేకులు, పుస్తకాలు, పేపర్లు, దుస్తులు, చె ప్పులు, షూలు, తదితర వస్తువులు సేకరించి రెడ్యూజ్, రీ యూజ్, రీ సైక్లింగ్(ఆర్ఆర్ఆర్) చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలో వ్యర్థ వస్తువులు, పాత సామగ్రి సేకరణకు మొత్తం 20 ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను పారిశుద్ధ్య కార్మికులు సేకరించి ఈ సెంటర్లకు తరలిస్తారు.

జూన్ 5వ వరకు..

జూన్ 5వ తేదీ వరకు ట్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 15 రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన 20 ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటికి వార్డు అధికారి, కౌన్సిలర్, ఆర్‌పీ, మహిళా సంఘాలు, పారిశుద్ధ్య సిబ్బంది, పది మంది వలంటీర్లను నియమించారు. వీరంతా ఈ కార్యక్రమంపై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను పారిశుద్ధ్య కార్మికులు సేకరించి ఈ సెంటర్లకు తరలిస్తున్నారు. ఆన్‌లైన్‌లో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్ పోర్టల్‌లో సేకరించిన వస్తువులు వారి వివరాలను అప్‌లోడ్ చేస్తున్నారు. మున్సిపాలిటీ స్థాయిలో ఎక్కువ సామాగ్రి కలెక్ట్ చేసిన సెంటర్‌కు, మున్సిపల్ సిబ్బందిని జూన్ 5వ తేదీన సన్మానించి అవార్డు అందిచనున్నారు. దీని వల్ల ఇళ్లల్లో నిరుపయోగ వస్తువులు ఉండకుండా, చెత్త చెందారం పేరుకపోకుండా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పాత సామగ్రిని అందజేయాలి



భువనగిరిలో 20 ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వచ్చే నెల 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న పాత సామగ్రిని ట్రిపుల్ ఆర్ సెంటర్లకు అందజేయాలని కోరుతున్నాం.

– బట్టు నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : గొర్రెల పెంపకందారులు మరింత ఆర్థికాభివృద్ధి సాధించాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొర్రెల పంపిణీ పథకం అమలుతో రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి పెరిగిందన్నారు. రెండో విడత రామన్నపేట మండలంలోని లబ్ధిదారులకు 1143యూనిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆయనవెంట పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్ రెడ్డి, పోచబోయిన మల్లేశం, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క మాధవరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహ రెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, ఉప్పు ప్రకాష్, పున్న జగన్మోహన్, కన్నెబోయిన బలరాం, జంగిలి నర్సింహ, మామిండ్ల అశోక్, రాం శివకుమార్, శంకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నీల లింగయ్యకు నివాళి

అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నీల లింగయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్వీ నాయకులు

మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యేను కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జెట్టి శివప్రసాద్, చిన్నపాక రమేష్, మోదుగు మనోహర్‌రెడ్డి, సుభాస్, వలమల్ల సూర్యప్రకాష్, కొండగడప చింటు, బందారపు విక్రం, జల్లెల మత్స్యగిరి, మిర్యాల సైదులు, మేడి శివప్రసాద్, హరీఫ్, అక్కెనపల్లి సాయి, బీమనబోయిన ప్రవీన్‌కుమార్, దూదిమెట్ల నరేష్‌యాదవ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి


ప్రొద్దటూరులో రైతులతో మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎద్దులగూడెం , ప్రొద్దటూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నెల రోజులకుపైగా కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్నా, అధికారులు మిల్లర్లతో కొమ్ముకై కొనుగోళ్లను మందకొడిగా సాగిస్తున్నారని ఆరోపించారు. లారీల కొరతతో ఎగుమతులు జరగడంలేదని, లారీ యజమానులు బస్తాకు రూ.3ల చొప్పున అదనంగా చార్జీలు వసూలు చేస్తున్నారని, మిల్లర్లు ధాన్యం నాణ్యత లేదని సాకుతో బస్తాకు కిలో నుంచి రెండు కిలోలు కోత విధించడం దారుణమన్నారు. దీనిపై అధికారులు స్పందించకపోతే కలెక్టరేట్ ఎదుట రైతులతో కలిసి తమ పార్టీ కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వాకిటి అనంతరెడ్డి, తంగళ్లపెల్లి రవికుమార్, కుక్కదువు సోమయ్య , పిట్టల రజిత, గరిసె రవి, బెలిండా నాగేశ్వర్, ఎల్.మల్లేశం, సామ రాంరెడ్డి, పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న, వెంకటేశం పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం


రామన్నపేట : రేణుకాఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం కనులపండువగా నిర్వహించారు. మోత్కూరు రాజేంద్రశాస్త్రి అర్చకబృందం ఆధ్వర్యంలో ఉదయం గణపతి, నవగ్రహ, పుణ్యాహవాచన పూజలు నిర్వహించారు. అనంతరం జమదగ్ని సమేత ఎల్లమ్మతల్లి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అలయ ఆధునీకీకరణదాత కనుతాల భిక్షంరెడ్డి -నిర్మల దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, మాజీసర్పంచ్‌లు పున్న నారసింహ, సత్తిరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి, కోశాధికారి నర్సింహరావు, ప్రభాకర్‌రావు, శ్రవన్, రమేష్, నర్సింహ, మహేందర్, పాశం సతీష్‌రెడ్డి, శ్రీశైలం, కన్నెబోయిన రాజలింగం, ఎల్లయ్య, కర్ణాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, భార్గవి పాల్గొన్నారు.

బీరప్పస్వామి కల్యాణం..

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామంలో మంగళవారం శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగళ్లపల్లి కల్పన శ్రీనివాస్,ఆలయం నిర్వహకులు రేగు శ్రీశైలం, ఇస్తారి, నాయకులు తోటకూరి అశోక్, రేగు అంజయ్య, శ్రీరాములు, శేఖర్‌రెడ్డి, మల్లేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి


ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

భువనగిరి: స్రిగ్దా వెంచర్ కోసం దళితులు, ఇతరుల నుంచి భూములు తీసుకుని కులం పేరుతో దూషించిన వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత, రజక కుటుంబాలకు చెందిన వారి భూములు తీసుకుని వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అనంతర ఆర్డీఓ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బట్టు రాంచంద్రయ్య, జహంగీర్, రాజు, దేవేందర్, అనురాధ పాల్గొన్నారు.

సంస్థ ప్రతిష్టను దెబ్బ తీసేందుకే తప్పుడు ఆరోపణలు

భువనగిరిటౌన్ : సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్రిగ్దా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ కంపెనీ న్యాయవాది కొత్త ఉదయ్‌కుమార్ రెడ్డి మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎవరిని తాము కులం పేరుతో దూషించలేదన్నారు. తమ సంస్థను అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. భువనగిరిలోని ఉన్న సర్వే నెంబర్ 533 గల భూమి 4 ఎకరాలను డెలవమెంట్ కోసం తీసుకుని భూమి యజమానికి వాటా ఇచ్చి ఎంఓయూను చేసుకున్నామన్నారు. ఈ వివాదం కోర్టులో ఉందని దళిత సంఘాలు నిజనిజాలు పరిశీలించాలన్నారు.

'యుగేంధర్‌పై దాడి చేయించాల్సిన అవసరం లేదు'

మోత్కూరు : అడ్వకేట్ యుగేంధర్‌పై దాడి చేయించాల్సిన అవసరం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు లేదని కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకుడు మర్రి అనిల్‌కుమార్, 5వ వార్డు బుజిలాపురం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ కోక భిక్షం అన్నారు. మంగళవారం వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసిన వచ్చే ఎన్నికల్లో గాదరి కిశోర్‌కుమార్ గెలుపును ఆపలేరన్నారు. క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తి యుగేంధర్ అన్నారు. సమావేశాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసరి ప్రవీణ్, కె.సైదులు, కూరెళ్ల ఇంద్రశేఖర్, భవన నిర్మాణ అధ్యక్షులు బండెల శ్రీను, చుక్క అశోక్, రమేష్, దాసు, యాదగిరి, రుద్రవెల్లి గణేష్, సంపత్, చుక్క సైదులు, నాగరాజు, సాంబయ్య, వెంకన్న, కృష్ణ, మైసయ్య ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ నరాల నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్ బొమ్మారపు సురేష్, ఉప సర్పంచ్ ర్యాకల సంతోషశ్రీనివాస్, కంటి వెలుగు వైద్యాధికారి రమాదేవి, క్యాంప్ కో ఆర్డినేటర్ సురేష్ కుమార్, సెక్రటరీ వెంకట్ సుద,శోభ, విజయ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరిటౌన్ : వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం సీనియర్ సలహాదారుడు ఉప్పల సత్తయ్య సోమవారం మృతి చెందాడు. సత్తయ్య మృతదేహానికి మంగళవారం ఆ సంఘం నాయకులు నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు సంఘం తరుపున రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటాచారి, ఉపేంద్రచారి, రవికుమార్, బ్రహ్మచారి, చక్రపాణి, నర్సింహ చారి ఉన్నారు.

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూరు ప్రభుత్వ పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు నబి షరీఫ్ ఇటీవల మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని తోటి ఉపాధ్యాయులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయానంద్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, రమేష్, చంద్ర శేఖర్, అయాజ్ అహ్మద్, వట్నాల కుమార్ స్వామి, స్వామి, కొలను శ్రీనివాస్, సంతోష, సమీన పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇటీకాల చిరంజీవి మంగళవారం నిరుపేదలు బీసు వెంకటయ్య, బీసు రాములుకు కలిపి రూ.11 వేలు, బీసు వెంకటయ్యకు, మన్నె లక్ష్మమ్మ రూ.2 వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కారుపోతుల శిరీషశ్రీనివాస్, జినుకల కనకయ్య, మందుల సురేష్, కారుపోతుల వెంకన్న గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ, పరశురాం, కడారి నవీన్, మన్నె సతీష్, బీసు రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


యాదగిరిగుట్టరూరల్ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు


ఆత్మకూరు(ఎం)లో..

యాదగిరిగుట్ట రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు జేపీఎస్‌లు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు మెండు సంతోష్ రెడ్డి, కొరటికంటి వెంకటరమణ, మూడవతు రవీందర్ నాయక్, మంటిపెల్లి నరేష్, ఉపేష్, రాజేష్, ఏశబోయిన రామచంద్రం, బాలరాజు, మధు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయనున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో పలువురు జేపీఎస్ జేపీఎస్‌లు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మేడి స్వామి, సీహెచ్ జనరంజన్, పెండెం విఘ్నేష్, సోలిపురం దామోదర్‌రెడ్డి, నవీన్, హనిషాభేగం, అంబోజు శేఖర్, స్వాతి, సుజాత పాల్గొన్నారు.

అడ్డగూడూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరస్, చంద్రశేకర్, శ్రీశైలం, నవీన్, వెంకటేష్, ఉదయ్ గిరిబాబు ,భాగ్యలక్ష్మి, అనిత, శైలజ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మోటకొండూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జూనియర్ పంచాయతి కార్యదర్శులు మంగళవారం పీడీఓ కార్యాలయం ఎదుట కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నందాల సాయికుమార్, భూమండ్ల స్వాతి, బాల్ల భవాని, సోఫియా, కోటేశ్వర్‌గౌడ్, ఉమేష్, అశోక్, శిధర్‌రెడ్డి, కొక్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయనున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ, మేడబోయిన గణేష్, జనగాం శేఖర్ గౌడ్, కుషంగల భాను, హన్‌మాన్,పారిజాత, స్వప్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, గంగాపురం సర్పంచ్ దార సైదులు, శ్రీనివాసాచారి, రాజు, ప్రియాంక, బాలలక్ష్మి, సైదులు, నూరొద్దిన్, మధు, రమేష్, మౌనిక, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ గీతా రెడ్డిని కలిసి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్, శ్రీనివాస్, హుస్సేన్, నవనీత, స్నేహలత, జలంధర్, సాయి, రమేష్,చంద్రమౌళి, ప్రవీణ్, మౌనిక, లక్ష్మీ, లింగస్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర


భూదాన్‌పోచంపల్లి: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరిటౌన్ : ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు అన్నారు. భువనగిరిలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 25న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు. పట్టణ పేదలకు ఉపాధి పనులు విస్తరింప చేయాలన్నారు. ప్రతి బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నం పట్ల కృష్ణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొండాపురం యాదగిరి, మారపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం ఈ నెల 25న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని కందిగడ్డతండాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌల్ ఆవిష్కరించారు. గ్రామంలోని ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యురాలు కేతావత్ లక్ష్మి, రంజిత్, రాములు, సుగుణ, శారధ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఉపాధిహామీ పని చేస్తున్న కూలీలను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించనున్న ఉపాధిహామీ చట్ట పరిరక్షణ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట రాంచంద్రారెడ్డి, అందెల జ్యోతి, సీఐటీయూ మండల కన్వీనర్ మధు, కొమ్మన కవిత, పైల్ల కళమ్మ, బాలమణి, లక్ష్మమ్మ, సుజాత, పార్వతి, పోచమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

వలిగొండ : ఉపాధిహామీ కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, సుక్క స్వామి, కందుల అంజయ్య, అంబటి శంకరయ్య, చెవ్వ నరసింహ,గాడిపల్లి మల్లయ్య,కందుల పార్వతమ్మ,గాడిపల్లి లచ్చయ్య, అంబటి ఎట్టయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ధర్నా


ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములపై విచారణ జరిపించి వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గోడల నాగభూషణం, పట్టణకార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, పబ్బు యాదయ్య, భీమగాని నర్సింహ, సుర్కంటి సాయిరెడ్డి, ముసునూరి రాములు, వలందాసు సోమయ్య, వడ్డేపల్లి యాదగిరి, ఎలగందుల రాజయ్య, కంటె శ్రీశైలం, కొమ్ము బాల్‌నర్సింహ, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కంఠం భూమిని కాపాడాలి

మోత్కూరు : గ్రామ కంఠం భూమిని కాపాడాలని మండలంలోని పాలడుగు పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో హనుమాన్ గుడి ఎదుట ఉన్న ఖాళీ స్థలాన్ని రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కబ్జా చేసి కడీలు పాతారని ఆరోపించారు. ఇటీవల జరిగిన గ్రామసభలో గ్రామ కంఠం భూమిని కాపాడాలని కోరుతూ వార్డు సభ్యురాలు లక్ష్మి, నర్సమ్మ, గ్రామస్తులు శ్రీశైలం, మంగమ్మ, రమేష్, గంగయ్యలు సర్పంచ్‌కు ఫిర్యాదు చేశారు. కబ్జాకు గురైన ఖాళీ స్థలం గ్రామ కంఠంలో ఉందని తక్షణమే కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సర్పంచ్ మరిపల్లి యాదయ్య స్పందిస్తూ అధికారులతో సర్వే చేయించి గ్రామ కంఠం స్థలాన్ని కాపాడుతామని తెలిపారు.

వాహనాల తనిఖీ

రాజాపేట: మండల కేంద్రంలో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. 43 వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, రాజు, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మ, ఎంపీటీసీ కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్దరెడ్డి, దక్షణామూర్తి, రమేశ్, బాలయ్య, వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణ, అయిలయ్య, బొందయ్య, మల్లేశం, నర్సింహులు, చంద్రరెడ్డి, రాజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎం. తుర్కపల్లిలో..

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపల్లిలో మంగళవారం బొడ్రాయి, శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి ,ముత్యాలమ్మ పండుగలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల పద్మమ్మ, తుమ్మల యుగేంధర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, పలుసం సతీష్ , గుండు శేఖర్ రెడ్డి, ఎలిమినేటి సత్యనారాయణ, కొండపర్తి రాజేష్ , వెంకటరమణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

వలిగొండ : వలిగొండ పట్టణ కేంద్రంలో ఈ నెల 29నుంచి 31 తేదీ వరకు నిర్వహించనున్న బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన, రేణుకాఎల్లమ్మ జనదగ్ని కల్యాణ మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోళ్ల లలితా శ్రీనివాస్ , పైళ్ల రాజవర్ధన్ రెడ్డి , వంగాల వెంకన్న, సుర్కంటి వెంకట్ రెడ్డి , గుర్రం లక్ష్మారెడ్డి, పల్సం రమేష్, బంతిని లింగయ్య, ఎమ్మె లింగస్వామి పాల్గొన్నారు.

బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఆలేరురూరల్ : ఈ నెల 28, 29,30 తేదీల్లో పట్టణంలో నిర్వహించనున్న దుర్గమ్మ బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ శంకరయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, కమిషనర్ చక్రపాణి, కౌన్సిలర్లు బేతిరాములు, సమంతారెడ్డి, సునీత, సంఘు భూపతి, రాయపురం నర్సింహులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణవెల్లెం గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న కోమటిరెడ్డికి కాంగ్రెస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అ ధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, అ చ్చయ్య, శ్రీహరి, రాజిరెడ్డి, విజయ, విక్రమ్ పాల్గొన్నారు.